చెన్నై | గురువారం |
ఫిబ్రవరి | 21 | 2019
సాక్షి

# శ్రీరామచంద్రలో కాల్స్ శిక్షణ కోర్సులు

టీ.నగర్: చెన్నైలోని శ్రీరామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో కార్డియాక్ సర్జరీ అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ (కాల్స్) కోర్స్ ప్రారంభిస్తున్నట్లు వైస్ చాన్స్‌లర్ డాక్టర్ పీవీ విజయరాఘవన్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు కార్డియోథొరాసిక్ సర్జరీ, హెచ్‌ఓడీ డాక్టర్ టి.పెరియసామి, కాల్స్ డైరెక్టర్, కార్డియాక్ సర్జన్ డాక్టర్ ఏడ్రియన్ లెవిన్, ఇండియా–యూకే కాల్స్, డైరెక్టర్, డాక్టర్ విజయ్ జగన్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్‌జగన్నాథ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరిపిన పరిశోధనల ఆధారంగా వివిధ గుండె శస్త్రచికిత్సలు పొందిన వారిలో ఎనిమిది శాతం మందికి మళ్లీ గుండెపోటు, ఇతరత్రా సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్లు నిర్ధారణ అయిందని, ఈ తరహా రోగులకు కాల్స్ చికిత్సా పద్ధతులతో ప్రయోజనాలు కలుగుతున్నట్లు తేలిందన్నారు. ఈ తరహా చికిత్సలను ఐరోపా, పశ్చిమ దేశాలు అనుసరిస్తున్నట్లు తెలిపారు. చికిత్సలు అందించేందుకు కాల్స్ సర్టిఫికేషన్ అవసరమని అన్నారు. ప్రస్తుతం ఈ సర్టిఫికెట్ ఆవశ్యకత ప్రతి ఒక్కరూ గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. కాల్స్ శిక్షణా తరగతులు ఈనెల 23, 24 తేదీల్లో శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్‌లో జరుగనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏడ్రియన్ లెవిన్, పెరియస్వామి ప్రసంగించారు.



సమావేశంలో పాల్గొన్న డాక్టర్ ఏడ్రియన్ లెవిన్, పీవీ విజయరాఘవన్, విజయ్‌జగన్నాథ్